



పాత్రికేయులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

ప్రశాంత ఎన్నికల నిర్వహణే లక్ష్యం

◆ అందరూ సహకరించాలి ◆ కలెక్టర్ అరుణ్ బాబు

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

జిల్లా వ్యాప్తంగా రీ పోలింగ్ లేకుండా ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా జిల్లా అధికార యంత్రాంగం పనిచేస్తోందని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అరుణ్ బాబు తెలిపారు. ఆదివారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల నిర్వహణలో పాత్రికేయుల సహకారం చాలా అవసరం అన్నారు. హింసాత్మక సంఘటనలను ఎప్పటికప్పుడు పాత్రికేయులు తమ దష్టికి తేవాలన్నారు. ఉద్యోగులతో పాటు ఎన్నికల విధులలో పాల్గొంటున్న పాత్రికేయులకు పోస్టల్ బ్యాలెట్ అవకాశం కల్పిస్తున్నామన్నారు. మడకశిర, హిందూపురం, పెనుకొండ, కదిరి నియోజకవర్గ ఈవీఎంలను హిందూపురం సమీపంలోని మలుగూరు గ్రామంలోని బిట్స్ కళాశాలలో భద్రపరుస్తామన్నారు. జూన్ 4న అక్కడే ఓట్ల లెక్కింపు జరుగుతుందన్నారు. పుట్టపర్తి, ధర్మవరం నియోజకవర్గాల ఈవీఎంలను ఓటింగ్ అనంతరం లేపాక్షి సమీపంలోని చోళసముద్రం గ్రామంలో గల డాక్టర్ బిఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలలో భద్రపరిచి, జూన్ 4న ఓట్ల లెక్కింపు అక్కడే చేపడతారన్నారు. హిందూపురం పార్లమెంట్కు సంబంధించి నామినేషన్లను పుట్టపర్తి జిల్లా కేంద్రంలో స్వీకరిస్తామన్నారు. మిగతా అసెంబ్లీ స్థానాలకు ఆయా డివిజన్ కేంద్రాల్లో ఎన్నికల రిటర్నింగ్ అధికారి ద్వారా నామినేషన్ల స్వీకరించనున్నట్లు తెలియజేశారు. ఈ నెల 18 నుంచి 25 వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించిన ఉద్యోగులపై ఈసీ చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. ఇప్పటికే ముగ్గురు ప్రభుత్వ ఉద్యోగులను సస్పెండ్ చేశామన్నారు. ముగ్గురు కాంట్రాక్టు ఉద్యోగులను తొలగించామన్నారు. కొత్తగా ఓటర్ నమోదుకు మార్పులు చేర్పులకు ఈనెల 14 వరకు చివరి అవకాశం ఉందన్నారు. జిల్లావ్యాప్తంగా కర్నాటక సరిహద్దు ప్రాంతాల్లో నిఘా పటిష్టంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందుకు సంబంధించి 11 చెక్పోస్టులను ఏర్పాటు చేశామన్నారు.

మంగళకర కళాశాలలో ఎంసెట్ శిక్షణ

పుట్టపర్తి రూరల్ : మండలంలోని జగరాజుపల్లి మంగళకర జూనియర్ కళాశాలలో ఈ నెల 6వ తేదీ నుంచి ఉచితంగా ఎంసెట్ శిక్షణ ఇస్తున్నామని కరస్పాండెంట్ సురేష్కుమార్ ఓ ప్రకటనలో తెలి పారు. పుట్టపర్తి, కొత్తచెరువు, బుక్కపట్నం, జానకంపల్లి, బ్రాహ్మణపల్లి, బుచ్చయ్యగారిపల్లి, బీడుపల్లి, చెర్లోపల్లి, గోరంట్ల, పెడపల్లి, గుమ్మయ్యగారిపల్లి విద్యార్థులకు ఎంసెట్ శిక్షణతో పాటు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. తరగతులు ఉదయం 9-30 నుంచి సాయంత్రం 4-30 గంటల వరకూ నిర్వహిస్తామని తెలిపారు.

◆ గరిష్టంగా 44 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు
◆ సాయంత్రం 7గంటలైనా వడగాల్పులే



బాబోయ్ ఎండలు..!

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఎండ తీవ్రత అధికంగా ఉంది. జనం పగటి పూట బయటకు అడుగు పెట్టాలంటే భయపడిపోతున్నారు. గడిచిన రెండు రోజులుగా అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతూ ఉన్నాయి. వీటికి తోడు వడగాల్పులు కూడా తోడవడంతో ఇవేం ఎండలు బాబోయే అని జనం అనుకునే పరిస్థితులున్నాయి.

44 డిగ్రీలు నమోదు

అనంతపురం జిల్లాలో శనివారం, ఆదివారం రెండు రోజులు వరుసగా అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అత్యధికంగా 44 డిగ్రీలకు తగ్గకుండా రెండు రోజులు ఎండ వేడిమి నమోదవుతూ ఉంది. రాబోయే రెండు రోజులు ఇదే రకమైన వాతావరణ పరిస్థితులుండే అవకాశముందని వాతావరణ శాఖ చెబుతోంది. ఇదే పరిస్థితి ఉంటే బయటకు రావాలంటేనే జనం భయపడిపోతున్నారు. ఉదయం 11 గంటలకే ఎండ వేడిమి అధికంగా ఉంటోంది. మధ్యాహ్నం సమయాల్లో రహదారులన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. సాయంత్రం ఏడు గంటలైనా వడగాల్పులు ఉంటూనే ఉన్నాయి. సాయంత్రం ఏడు గంటలకుపైగానే జనం బయటకు వస్తున్నారు. ఇదే సమయంలో సార్వత్రిక ఎన్నికలు కూడా రావడంతో అభ్యర్థులు ఇంటింటి ప్రచారాలకే వెళ్లాలంటే కూడా ఇబ్బంది పడుతున్నారు. ఉదయం ఏడు నుంచి 11 గంటల్లోపు ముగించేసుకుంటున్నారు. తిరిగి సాయంత్రం ఐదు నుంచి రాత్రి వరకు ప్రచారాలు చేస్తున్నారు.

శీతలపానీయాలకు పెరిగిన గిరాకీ

ఎండ తీవ్రత పెరగడంతో శీతల పానీయాలకు గిరాకీ పెరిగింది. సాయంత్రం అయ్యాక బయటకు వచ్చి శీతాలపానీయాల దుకాణాల వద్ద జనం గుమికూడుతున్నారు. జ్యూస్ సెంటర్లలోనూ సాయంత్రం పూట సందడి కనిపిస్తోంది. సాధారణం జరిగే వ్యాపారం కంటే అధికంగా ఉన్నట్టు జ్యూస్ వ్యాపారులు చెబుతున్నారు. ఎసీలు, కూలర్లకు అదే డిమాండ్ పెరిగింది ఎండ తీవ్రత పెరగడంతో ఇళ్లలో తట్టుకోలేక జనం ఎసిలను ఏర్పాటు చేసుకునేందుకు సిద్ధపడుతున్నారు. దీంతో వాటికి డిమాండ్ పెరిగింది. అంత డబ్బు పెట్టలేని వారు కూలర్లవైపు చూస్తున్నారు.

పడిపోతున్న భూగర్భ జలాలు

ఎండ తీవ్రతకు భూగర్భ జలాలు వడివడిగా పడిపోతున్నాయి. ఇప్పటికే 11 మీటర్ల లోతుకు నీటి మట్టం పడిపోయింది. నీటి మట్టడం పడిపోతుండటంతో బోర్లలోనూ నీరు ఇంకిపోతోంది. దీనిపై ఆధారపడ పంటలు సాగు చేసిన రైతులు పంటను రక్షించుకోవడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారు. తాగునీటి సమస్య కూడా ఉత్పన్నమైంది.

నిర్మానుష్యంగా ఉన్న అనంతపురం తాడిపత్రి ప్రధాన రహదారి



జిల్లా ఓటర్లు..13,97,697..

◆ పురుషులు6,94,937, మహిళలు 7,02,697 ◆ వందేళ్లు దాటిన వారు 13 మంది

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్



ఈ నెల 6వ తేదీ నాటికి జిల్లాలో నమోదు చేసకున్న ఓటర్ల వివరాలను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పి.అరుణ్బాబు విడుదల చేశారు. జిల్లా వ్యాప్తంగా 6వ తేదీ నాటికి 13,97,697 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో పురుషులు 6,94,937, మహిళలు 7,02,697, ట్రాన్స్జెండర్లు 63 మంది ఉన్నారు. నియోజకవర్గాల వారీగా పరిశీలిస్తే మడకశిరలో పురుషులు 1,05,371, మహిళలు 1,04,680, ఒక ట్రాన్స్జెండర్, హిందూ పురంలో పురుషులు 1,23,785, మహిళలు 1,23,507, ట్రాన్స్జెండర్లు 18 మంది, పెనుకొండలో పురుషులు 1,17,202, మహిళలు 1,17,174, ట్రాన్స్జెండర్లు 4, పట్టపర్తిలో పురుషులు 1,03,680, మహిళలు 1,06,354, ట్రాన్స్జెండర్లు 12, ధర్మవరంలో పురుషులు 1,21,121, మహిళలు 1,23,206, ట్రాన్స్జెండర్లు 20, కదిరిలో పురుషులు 1,23,778, మహిళలు 1,7,776, ట్రాన్స్జెండర్లు 8 మంది ఉన్నారు.

వంద సంవత్సరాలు దాటిని ఓటర్లు 13 మంది

జిల్లాలో వంద సంవత్సరాలు దాటిన ఓటర్లు 13 మంది ఉన్నారు. మడకశిరలో 2, హిందూపురంలో 1, పెనుకొండలో 7, పుట్టపర్తిలో 1, ధర్మవరంలో 1, కదిరిలో ఒక ఓటరు వంద సంవత్సరాలు దాటిన వారుగా ఉన్నారు. అన్ని నియోజకవర్గాల్లో వయసుల వారీగా పరిశీలిస్తే 18నుంచి 19 మధ్య 28,746, 20-29 మధ్య 2,40,186, 30-39 మధ్య 3,92,891, 40-49 మధ్య 3,01,241, 50-59 మధ్య 2,15,220, 60-69 మధ్య 1,34,369, 70-79 మధ్య 66,653, 80 ఏళ్ల పైబడిన ఓటర్లు 18,391 మంది ఉన్నారు.

1571 పోలింగ్ కేంద్రాలు

ఎన్నికల నిర్వహణకు సంబంధించి జిల్లాలో అధికారులు 1571 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇందులో మడకశిర 241, హిందూపురం 253, పెనుకొండ 265, పుట్టపర్తి 241, ధర్మవరం 290, కదిరి 281 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. ఇందుకు అనుగుణంగా ఎన్నికల అధికారులు, సిబ్బందిని నియమించారు.

కొనుగోలు కొంత.. ఆక్రమణ మరింత.!

◆ అధికారుల భూ మాయాజాలం
◆ రికార్డులు మార్చేలా గ్రామ సర్వేయర్ కుట్ర
◆ న్యాయం కోసం మూడు నెలలుగా బాధితుల అవస్థలు

ప్రజాశక్తి-కదిరి టౌన్

భూముల ధరలకు రెక్కలు రావడంతో వాటి విలువ పెరిగింది. ఇదే సమయంలో భూ ఆక్రమణలు అదేస్థాయిలో పెరిగాయి. అధికారుల అండతో రికార్డులు మార్చి భూములను కాజేసేవారు అధికం అయ్యారు. గ్రామాల్లో లేని వారిని గుర్తించి వారికి సంబంధించిన రికార్డులను మార్చేస్తున్నారు. బాధితులు ఈ విషయం తెలుసుకుని ఇదేమటని ప్రశ్నిస్తే రికార్డుల్లో ఇలాగే ఉందనే సమాధానం వస్తోంది. ఇలాంటి ఘటనే నల్లచెరువు మండలం మద్దిమడుగు గ్రామంలో చోటు చేసుకుంది. ఓ రైతుకు చెందిన 1.21 ఎకరాల్లో 99 సెంట్లను విక్రయించగా మిగిలిన 22 సెంట్ల స్థలాన్ని కూడా ఆక్రమించేందుకు కుట్ర జరుగుతోంది. ఇందుకు గ్రామ సర్వేయర్ సహకరిస్తున్నారని బాధిత రైతులు వాపోతున్నారు. మూడు నెలలుగా తహశీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా సమస్య పరిష్కారానికి నోచుకోలేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నల్లచెరువు మండలం మద్దిమడుగు గ్రామానికి చెందిన కొండ్రెడ్డి సిద్ధారెడ్డి పేరుపై సర్వే నెంబర్ 61లో 1.21 సెంట్ల భూమి ఉంది. ఈయన కుమారులు బయ్యపురెడ్డి, వెంకటరెడ్డి, నారాయణలు ఉన్నారు. ఇందులో 0.99 సెంట్లను 1994లో సిద్ధారెడ్డి కుమారులు పుల్ల ఉత్తమరెడ్డి కుమారుడు వెంకటరమణారెడ్డికి విక్రయించారు. మిగిలిన 22 సెంట్లు భూమి సిద్ధారెడ్డి వారసులకు చెందినదిగా ఉంది. 30 సంవత్సరాల క్రితం అమ్మిన ఈ భూమిని ఇటీవల గ్రామ వార్డు సర్వేయర్ మొత్తం 1.21 సెంట్ల భూమిని సర్వే చేయించి దగ్గరుండి రాతి దూలాలతో కంచె ఏర్పాటు చేయించే ప్రయత్నం చేశాడు. ఈ విషయం తెలుసుకున్న బాధితులు బయ్యపురెడ్డి ఇందుకు అడ్డుచెప్పారు. తాము విక్రయించిన 99 సెంట్లకు మాత్రమే హద్దు ఏర్పాటు చేసుకోవాలని సర్వేయర్ దృష్టికి తీసుకెళ్లారు. రికార్డుల్లో 1.21 సెంట్ల భూమి కొనుగోలు చేసిన వారికే చెందుతుందని అనేలా సర్వేయర్ తెలియజేశాడు. దీంతో ఖంగుతిన్న బాధితులు రెవెన్యూ అధికారులను ఆశ్రయించారు.



తమ స్థలంలో అక్రమంగా వేసిన ఫెన్సింగ్ను తొలగిస్తున్న బాధితులు

మూడు నెలలుగా రెవెన్యూ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు

తమకు సంబంధించి 22 సెంట్ల భూమిని ఆక్రమిస్తుండడంపై బాధిత రైతు బయపురెడ్డి సచివాలయంకు వెళ్లి గ్రామ సర్వేయర్ బాబాను నిలదీశాడు. ఇందుకు సర్వేయర్ నుంచి సరైన సమాధానం రాలేదు. స్థలాన్ని సర్వే చేసి తమకు న్యాయం చేయాలని కోరినా సదరు సర్వేయర్ స్పందించలేదు. పైగా మొత్తం భూమి వారికి చెందుతుందని అన్నట్లు మాట్లాడాడు. సచివాలయంలో స్పందనలేకపోవడంతో బాధితుడు మూడు నెలల క్రితం తహశీల్దార్ను సంప్రదించాడు. తనకు న్యాయం చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశాడు. మూడు నెలలుగా తనకు న్యాయం చేయాలని కోరుతున్నా అధికారులు ఎవరూ దీనిపై పట్టించుకోవడం లేదు. ఈ భూమికి సంబంధించి రికార్డుల మార్పుల్లో లక్షలాది రూపాయలు చేతులు మారాయనే ఆరోపణలు విన్పిస్తున్నాయి.

మూడు నెలలుగా తిరుగుతున్నాం..


మూడు నెలలుగా తమ భూమి సమస్యపై రెవెన్యూ అధికారులు, సర్వేయర్ చుట్టూ తిరుగుతున్నాం. ఈ విషయంలో గ్రామ వార్డు సచివాలయం సర్వేయర్ చక్రం తిప్పి తమకు అన్యాయం చేయాలని చూస్తున్నారు. తన పేరు మీద ఉన్న భూమి హద్దులు చెరిపేసి రికార్డులు తారుమారు చేస్తున్నారు. తప్పుడు స్కెచ్ తయారు చేసి భూమిని కాజేయాలని చూస్తున్నారు. దీనిపై రెవెన్యూ అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలి.

బయపురెడ్డి, మద్దిమడుగు గ్రామం

సమస్యను పరిష్కరిస్తాం
తహశీల్దార్ రవికుమార్

నల్లచెరువు మండలం మద్దిమడుగు గ్రామంలో భూ సమస్యపై ప్రజాశక్తి తహశీల్దార్ రవికుమార్ను వివరణ కోరింది. భాదితులు ఫిర్యాదు చేసిన మాట వాస్తవమే అని దీనిపై మండల సర్వేయర్, సిబ్బందిని పంపించి సమస్యను పరిష్కరిస్తామని తెలియజేశారు.

'పురం' శ్మశానవాటికలో అల్లరిమూకల వీరంగం



దాడిలో ధ్వంసమైన పోలీసు జీపు, గాయపడిన ఎఎస్ఐ

ప్రజాశక్తి-హిందూపురం

శనివారం రాత్రి హిందూపురంలోని శ్మశాన వాటిలో కొందర అల్లమూకల వీరంగం సృష్టించారు. వీరి దాడిలో పోలీసులతో పాటు పలువురు గాయపడ్డారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని శనివారం రాత్రి ముస్లిం సోదరులు షబేఖదర్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలను చేసుకున్నారు. అనంతరం పట్టణ సమీపంలోని హస్నాబాద్లో ముస్లిం శ్మశాన వాటికకు కొంతమంది వెళ్లారు. శ్మశాన వాటికలో ఉన్న మసీదు మౌలానా వలీవుల్లా శిష్యులు కొంతమంది సాంప్రదాయం పేరుతో శ్మశాన వాటిక వద్దకెళ్లిన ముస్లిములను వేధించారు. ఒక్కసారిగా న్యాయవాది అతిక్ అహమ్మద్, ఆయన తండ్రి ఇద్రిస్ అహమ్మద్, సోదరుడు సాదిక్ అహ్మద్లపై ఒక్కసారిగా వలివుల్లా శిష్యులు దాడి చేశారు. ఈ దాడిలో ఇద్రిస్ అహమ్మద్ నోటి పళ్లు ఊడిపోవడంతో స్పహ కోల్పోయి కింది పడ్డాడు. వెంటనే అతన్ని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. శ్మశానవాటిలో అల్లరి మూకలు మరికొందరిపైన సాంప్రదాయం పేరుతో దాడులకు పాల్పడ్డారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు భద్రత కల్పించడానికి వన్ టౌన్ ఎఎస్ఐ రమణ తన సిబ్బందితో శ్మశాన వాటికకు వెళ్లారు. వీరిని చూసిన అల్లరి మూకలు ఒక్కసారిగా పోలీసులపైనా దాడి చేశారు. ఈ దాడిలో ఎఎస్ఐ రమణ చెవి, చెయ్యికి క్తగాయాలు అయ్యాయి. వెంటనే ఇతన్ని వైసిపి నాయకుడు దాదాపీర్ తన ద్విచక్ర వాహనంలో చికిత్స నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఇతనితో పాటు కానిస్టేబుల్ షెక్షావలిని అల్లరి మూకలు కిందపడేసి తొక్కడంతో తీవ్రంగా గాయపడ్డాడు. ఇతన్నీ అక్కడున్న ఓ వ్యక్తి ఆసుపత్రికి తీసుకెళ్లాడు. శ్మశాన వాటిక వదదకొచ్చిన పోలీసు జీపుపై అల్లరి మూకలు ఎక్కి ధ్వంసం చేయడానికి ప్రయత్నం చేశారు. ఇందులో పోలీసుజీపు అద్దాలు పగిలిపోయాయి. ఈ విషయాలను తెలుసుకున్న మున్సిపల్ వైస్ ఛైర్మన్ జబీవుల్లా, మరి కొంతమంది మత పెద్దలు శ్మశాన వాటికకు వెళ్లారు. వీరిపై సైతం వలివుల్లా శిష్యులు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తూ అక్కడ నుంచి వెళ్లిపోవాలని హుకుం జారీ చేశారు. అర్ధరాత్రి అల్ హిలాల్ ఈద్గా మైదానంలోని జామియా మసీదు ముతవల్లి కార్యాలయంలో ముతవల్లి నూరుల్లాను వెంటనే అల్లరిమూకలను అక్కడి నుంచి పంపించాలని దాదాపు 2000 మంది ముస్లిం సోదరులు అతన్ని చుట్టూ ముట్టు డిమాండ్ చేశారు. 10 నెలల క్రితమే అతన్ని అక్కడి నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశామని, అతను అక్కడి నుంచి కదలడం లేదని ముతవల్లి తెలిపారు. రెండు రోజుల్లో మసీదు మౌలానా వలివుల్లాను శ్మశాన వాటికి నుంచి పంపిస్తామని హామీ ఇవ్వడంతో ముస్లిం సోదరులు శాంతించారు. శ్మశాన వాటికలో వలీవుల్లా అతని శిష్యులు వీరంగం సృష్టించడంపై పలువురు ముస్లిముల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు దీనిపై స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. శ్మశాన వాటిక ఘటనక సంబంధించి హిందూపురం పట్టణానికి చెందిన మజు, కదిరికి చెందిన సయ్యద్లను అదుపులోకి తీసుకున్నామని వన్టౌన్ సిఐ శ్రీనివాస్ తెలిపారు. కాగా ఈ దాడులన్నింటికీ మూల కారణమైన వలివుల్లాను ఇంతవరకు అదుపులోకి తీసుకోకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

జాతీయ స్థాయి బాస్కెట్బాల్ పోటీలకు ఎంపిక



విజయ్

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

జాతీయ స్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు ధర్మవరం పట్టణానికి చెందిన క్రీడాకారుడు విజయ్ ఎంపికైనట్లు ధర్మాంబ బాస్కెట్ బాల్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ శెట్టిపి జయచంద్రారెడ్డి తెలిపారు. విజయ్ పాండిచ్చేరిలో ఈ నెల 9 నుంచి 15వ తేదీ వరకూ జరిగే 38వ యూత్ నేషనల్ బాస్కెట్ బాల్ పోటీలలో పాల్గొంటారన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో జరిగిన 26 జిల్లాల టోర్నీలో విజయ్ ఉమ్మడి అనంతపురం జిల్లా బాస్కెట్ బాల్ జట్టుకు తరఫున రాణించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. విజయ్ ఎంపిక పట్ల అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీతో పాటు అధ్యక్షులు మేడాపురం రామిరెడ్డి, కార్యదర్శి హిదయతుల్లా, కోచ్ సంజయ్ హర్షం వ్యక్తం చేశారు.

ఓటర్ల ఆశీర్వాదంతో హ్యాట్రిక్ సాధిస్తా



దప్పుకొడుతున్న నందమూరి బాలకృష్ణ

◆ వైసిపి పాలనలో రాష్ట్రం వెనుకబాటు
◆ ముస్లిముల సంక్షేమానికి ప్రాధాన్యత
◆ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం ప్రజల ఆదరాభిమానాలతో మూడోసారి కూడా పురం నుంచి గెలుస్తానని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ధీమా వ్యక్తం చేశారు. హిందూపురం కూటమి అభ్యర్థిగా ప్రకటించిన అనంతరం ఆయన ఆదివారం నాడు పట్టణంలో జనసేన, బిజెపి, టిడిపి నాయకులతో ఉమ్మడి సమావేశాన్ని నిర్వహించారు. మందుగా తన నివాసంలో ముఖ్య నాయకులతో మాట్లాడారు. అనంతరం నియోజక వర్గ వ్యాప్తంగా ఉన్న టిడిపి, జనసేన, బిజెపి నాయకులతో జెవిఎస్ ప్యాలెస్లో ఉమ్మడి కార్యాచరణపై విస్తతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బాలకృష్ణతో పాటు ఎంపీ అభ్యర్థి బికె.పార్థ సారథి, జనసేన ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వరుణ్, నియోజక వర్గ ఇన్ఛార్జి ఆకుల ఉమేష్, బిజెపి నాయకులు ఆదర్శ్కుమార్, వరప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ వైఎస్.జగన్మోహన్రెడ్డి రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారన్నారు. అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని తెలియజేశారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేసి కూటమి అభ్యర్థులు గెలిచేలా ప్రచారం నిర్వహించాలని నాయకులక దిశానిర్దేశం చేశార. ఎంపి అభ్యర్థి పార్థసారథి మాట్లాడుతూ హిందూపురం పట్టణంలో నెలకున్న నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కారం చేసిన ఘనత బాలయ్యకు దక్కుతుందన్నారు. గత ఐదు సంవత్సరాల్లో హిందూపురం నియోజక వర్గంలో ఒక్క రోడ్డు కూడా వేయలేదన్నారు. హిందూపురం నుంచి పోటీ చేసే వైసిపి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు ఒకరు బెంగళూరు నుంచి, మరొకరు బళ్లారి నుంచి దిగుమతి అయ్యారన్నారు. ఇలాంటి పార్టీకి వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆర్ఎంఎస్ ఫంక్షన్ హాల్లో దళితులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రమేష్ కుమార్, అనీల్ కుమార్, పరిమళ, షఫివుల్లా, చంద్రమోహన్ యాదవ్తో పాటు నియోజకవర్గంలోని టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

ముస్లిములకు ఇఫ్తార్ విందు

ప్రతి నిత్యం తనకు అన్ని విధాలా తోడుగా ఉన్న ముస్లిమల సంక్షేమం కోసం అనుక్షణం కృషి చేస్తానని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పునరుద్ఘాటించారు. ఆదివారం సాయంత్రం పట్టణంలోని అల్ హిలాల్ ఫంక్షన్ హాల్లో బాలకృష్ణ ఆధ్వర్యంలో ముస్లిములుకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసినా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ హిందూపురం ఎమ్మెల్యేగా తనను రెండవ సారి గెలిపించడంలో ముస్లింలు అభిమానం ఎంతో ఉందన్నారు. ఇదే అభిమానం మూడవ సారి సైతం ఉండాలని కోరారు. అనంతరం ముస్లిములతో కలిసి బాలకృష్ణ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అనిల్కుమార్, షఫీవుల్లా, డిఇ రమేష్కుమార్, అమర్నాథ్, హిదయతుల్లా, సెల్ పాయింట్ నురుల్లా, అన్వర్ పాల్గొన్నారు.



ప్రార్థనలు చేస్తున్న బాలకృష్ణ, పార్థసారథి

ప్రజాశక్తి
www.prajasakti.com

కాంగ్రెస్‌కు ఒక్క అవకాశం ఇవ్వండి

సిడబ్ల్యుసి సభ్యులు రఘువీరారెడ్డి


ప్రచారంలో మాట్లాడుతున్న రఘువీరారెడ్డి

ప్రజాశక్తి-అగళి

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అగళి మండలంలో హంద్రీనీవా నీళ్లు పారిస్తామని సిడబ్ల్యుసి సభ్యులు ఎన్.రఘువీరారెడ్డి తెలిపారు. ఆయన ఆదివారం మండలంలోని పి.బ్యాడిగిర పంచాయతీలో మడకశిర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సుధాకర్ తరపున ప్రచారం చేశారు. ముందు గా రఘువీరాపై గ్రామస్తులు పూల వర్షం కురిపించారు. జెసిబి సాయంతో గజమాల వేసి స్వాగతం పలికారు. రఘువీరా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో చేపట్టిన పనులు చాలా పెండింగ్‌లో ఉన్నాయని, ఎన్నికల్లో గెలిపిస్తే ఆయా పనులను పూర్తి చేస్తామన్నారు. తుమకూరు వయా మడకశిర మీదుగా రైల్వే లైన్‌ను పూర్తి చేస్తామన్నారు. మడకశిర ఇండస్ట్రియల్ ఏరియాలో ఫ్యాక్టరీలు ఏర్పాటు చేసి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. 'నేను మిమ్మల్ని చివరిసారిగా ఓటు అడుగుతున్నా.. ఇదే నా చివరి కోరిక కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి సుధాకర్‌ను ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలిపించా లని కోరారు. కార్యక్రమంలో మాజీ మంత్రి శైలజనాథ్, అభ్యర్థి సుధాకర్, మండల కన్వీనర్లు గౌడప్ప, లోకేష్, నాగరాజు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి : ఎస్పీ

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ మాధవరెడ్డి సూచించారు. ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా ఆదివారం జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో కేంద్ర సాయుధ బలగాలతో కలిసి పోలీసులు కవాతు నిర్వహించారు. ప్రజల భద్రతకు భరోసా కల్పించేందుకు, ఎటువంటి అల్లర్లు జరగకుండా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా, శాంతిభద్రతలను కాపాడడమే కవాతు ఉద్దేశమన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని ఎస్పీ జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కదిరి సబ్ డివిజన్లలోని పలు ప్రాంతాల్లో కేంద్ర సాయిధ బలగాలు, పోలీసులు కవాతు నిర్వహించారు. నల్లచెరువు పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో ఎస్ఐ లింగన్న, సిబ్బంది కేంద్ర సాయుధ బలగాలతో కలిసి కవాతు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా శనివారం సాయంత్రం విస్తృతంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. ఎన్నికల వేళ అన్ని అంతర్రాష్ట్ర సరిహద్దుల చెక్‌పోస్టులలో పోలీస్ అధికారులు, కేంద్ర సాయుధ బలగాలు ప్రతి వాహనాన్ని క్షుణంగా తనిఖీ చేశారు.

బిసిలకు భరోసానిచ్చేందుకే 'జయహో బిసి'


సమావేశంలో మాట్లాడుతున్న అభ్యర్థి సునీల్ కుమార్

ప్రజాశక్తి-మడకశిర

బిసిలకు భరోసా ఇచ్చేందుకే టిడిపి ఆధ్వర్యంలో 'జయహో బిసి' కార్యక్రమం నిర్వహిస్తున్నామని బిసి సాధికారిక కుంచిటి వక్కలిగ రాష్ట్ర కన్వీనర్ వివిఎం.పాండురంగప్ప తెలిపారు. గుడిబండ మండలంలోని మందలపల్లి గ్రామంలో ఆదివారం జయహో బిసి కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథి ఎమ్మెల్యే అభ్యర్థి సునీల్‌కుమార్ మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి బిసి లకు రక్షణ కరువైందని, వారికి రక్షణ కల్పించే దిశగా భరోసా ఇచ్చేందుకు జయహో బిసి కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పించిన ఘనత టిడిపిదే అన్నారు. 34 శాతం ఉన్న రిజర్వేషన్లను 24 శాతానికి తగ్గించి సిఎం జగన్ బిసిలకు అన్యాయం చేశారన్నారు. బిసిలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం మినహా ఒక్క రూపాయి నిధులు కూడా కేటాయించలేదన్నారు. అనంతరం స్థానిక దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వాల్మీకి విగ్రహానికి పూలమాల వేసి ప్రచారాన్ని ప్రారంభించారు. మాజీ ఎమ్మెల్యే ఈరన్న, సునీల్‌కుమార్ స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి పట్టణంలో వీధుల గుండా ప్రదర్శన నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రామకృష్ణయాదవ్, అగళి మండల కన్వీనర్ కుమారస్వామి, ఆదినారాయణ, అశ్వర్థామప్ప, హనుమంతరాయుడు, న్యాయవాది రమేష్, సురేష్, లెజెండ్ సుధాకర్, జయరామరెడ్డి, కిష్టప్ప, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహిద్దాం : కెవిపిఎస్


సమావేశంలో పాల్గొన్న కెవిపిఎస్ నాయకులు

ప్రజాశక్తి-హిందూపురం

జిల్లా కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 14వ తేదీ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిద్దామని సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అన్నమయ్య, రమణ పిలుపినిచ్చారు. పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో ఆదివారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఈ నెల 14వ తేదీ హిందూపురంలో మేళాపురం నుంచి ర్యాలీ ఉంటుందన్నారు. మను ధర్మ సిద్ధాంతాన్ని వ్యతిరేకించే ప్రతి ఒక్కరూ అంబేద్కర్ బాటలో నడవాలన్నారు. సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 11వ తేదీ డప్పు పోటీలు నిర్వహిస్తున్నామని, చిలమత్తూరు, లేపాక్షి, హిందూపురం, పరిగి, సోమందేపల్లి మండలాలకు చెందిన డప్పు కళాకారులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. సమావేశంలో సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు మడకశిర రామాంజనేయులు, రామంజప్ప, రాజప్ప, మల్లయ్య, గోపాల్, వెంకట్, గంగాధరప్ప, నరసింహప్ప, నీలమ్మ, భాగ్యమ్మ, సరస్వతి, రామాంజనమ్మ, శశికళ, ఆదిలక్ష్మమ్మ పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే చర్యలు : ఎస్ఐ


గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్ఐ శ్రీనివాసులు

ప్రజాశక్తి-బత్తలపల్లి

సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా సమస్యాత్మక గ్రామాల్లో శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే కఠిన చర్య లు తీసుకుంటామని ఎస్ఐ పి.శ్రీనివాసులు హెచ్చరించారు. ఎస్ఐ ఆదివారం మండలంలోని సమస్యా త్మక గ్రామమైన ఈదులముష్టూరు గ్రామంలో సిబ్బందితో కలిసి కవాతు నిర్వహించారు. కార్డెన్ సెర్చ్ నిర్వహించి అనుమానితులు, రౌడీ షీటర్ల ఇళ్లతో పాటు మద్యం బెల్టు షాపులను సోదాలు చేశారు. గ్రామాల్లో ఎలాంటి గొడవలు జరగకుండా ప్రజలకు రక్షణగా ఉన్నామని ధైర్యం కల్పించేందుకే కవాతు, కార్డన్‌సెర్చ్ నిర్వహించామని తెలిపారు. గ్రామంలో ఎవరైనా గొడవలు, బెదిరింపులకు దిగడం, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే తీవ్రమైన చర్యలుంటాయని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ఎఎస్ఐలు తిరుపాలు, సోమశేఖరమూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

వికలాంగులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి


సమావేశమైన వికలాంగులు

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

వికలాంగులకు స్థానిక సంస్థలు, చట్టసభల్లో రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని ఎపి వికలాంగుల హక్కుల పోరాట సమితి సభ్యులు కోరారు. పట్టణంలోని వికలాంగుల జిల్లా కార్యాలయంలో ఆదివారం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు వికలాంగుల పట్ల సానుభూతి చూపుతున్నారే కానీ రాజకీయంగా ప్రాధాన్యత ఇవ్వడం లేదన్నారు. దీంతో సమితి తరపున పుట్టపర్తి ఎమ్మెల్యే అభ్యర్థిగా పాముదుర్తికి చెందిన వికలాంగుడు తనకంటి నారాయణస్వామి పోటీలో ఉంటారని సమిష్టిగా పని చేసి గెలిపించుకోవాలని కోరారు. ఈ మేరకు సమితి రాష్ట్ర అధ్యక్షుడు పిఎండి షఫీ, జిల్లా అధ్యక్షులు ఎంకె.రామాంజనేయులు, జిల్లా కమిటీలో ఏకగ్రీ వంగా తీర్మానించినట్లు తెలిపారు. సమావేశంలో చిన్న ఉత్తప్ప, సి.ఆంజనేయులు, ఎంకె రామాంజనే యులు, ధనుంజయ, హరినారాయణ, వెంకట రాముడు, దేవిబాయ్, గజేంద్ర, వీరేష్‌బాబు పాల్గొన్నారు.

జగన్ కోసం సంతకాల సేకరణ

ప్రజాశక్తి-హిందూపురం

రాబోయే ఎన్నికల్లో హిందూపురం అసెంబ్లీ నుంచి వైసిపి అధినేత జగన్మోహన్‌రెడ్డి పోటీ చేయాలని కోరుతూ వైసిపి నాయకులు వాటర్ నరేష్ ఆధ్వర్యంలో ఆదివారం సంతకాల సేకరణ చేపట్టారు. నరేష్ మాట్లాడుతూ కుల, మత, పార్టీలకు అతీతంగా రాష్ట్ర అభివృద్ధికి పాటుపడుతున్న సిఎం జగన్ హిందూపురం నుంచి పోటీ చేస్తే అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామన్నారు. తద్వారా హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో 'జగన్ రావాలి, జగన్ కావాలి' అనే నినాదంతో లక్ష సంతకాలు సేకరించి, వాటి ప్రతులను జగన్ దృష్టికి తీసుకెళ్తామన్నారు.

'వైసిపికి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధం' : కందికుంట

తనకల్లు మార్కెట్ యార్డ్ చైర్మన్‌తో పాటు పలువురు టిడిపిలో చేరిక


సమావేశంలో మాట్లాడుతున్న కందికుంట

ప్రజాశక్తి-తనకల్లు

సిఎం జగన్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు తీవ్రంగా నష్టపోయారని, దీంతో ఎన్నికల్లో వైసిపికి గట్టిగా బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని కదిరి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. తనకల్లులో ఆదివారం నిర్వహించిన సమావేశంలో కందికుంట సమక్షంలో తనకల్లు మార్కెట్ యార్డ్ చైర్మన్ ఈశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 200 కుటుంబాలు వైసిపిని వీడి టిడిపిలో చేరాయి. కొక్కంటి గ్రామానికి చెందిన దినకర్ నాయుడు, ఫణికర్‌రెడ్డి, సిద్ధారెడ్డి, చీకటిమానిపల్లి గ్రామ సర్పంచి రామంజులమ్మ, ఎంపిటిసి మాధవ రెడ్డి, రాధాకృష్ణ వారి అనుచరులకు కందికుంట కండువా వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కందికుంట మాట్లాడుతూ గతంలో టిడిపిని వీడిన వైసిపిలో చేరిన నాయకులు అక్కడ ఇమడలేక తిరిగి సొంత గూటికి చేరుతున్నారన్నారు. భవిష్యత్తులో వారికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. అంతకుముందు చీకటిమానిపల్లి గ్రామం నుంచి 500 బైక్‌లతో కోటూరు వరకూ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో వివిధ గ్రామాల టిడిపి నాయకు లు, కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమంలో తనకల్లు, నల్లచెరువు, గాండ్లపెంట మండలాల కన్వీనర్లు రెడ్డి శేఖర్‌రెడ్డి, రాజశేఖర్, కొండయ్య, కావడి ప్రవీణ్‌కుమార్ నాగేంద్రప్రసాద్, శంకర్ నాయుడు, రాజారెడ్డి, శివారెడ్డి, మాబుసాబ్, సోంపాలెం నాగభూ షణ, మీరాశి వేమనారాయణ, కెవి రమణ, తోట సరోజమ్మ, పిజి మల్లికార్జున, జరిపిటి రవి, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

అరాచక ప్రభుత్వాన్ని గద్దె దింపడమే కూటమి లక్ష్యం : పల్లె


ప్రచారంలో మాట్లాడుతున్న పల్లె, పక్కన అభ్యర్థి పల్లె సింధూర

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

రాష్ట్రంలో అరాచక, దౌర్జన్య పాలన సాగుతోందని, ఈ రాక్షస ప్రభుత్వాన్ని గద్దె దింపడమే లక్ష్యంగా కూటమి ఏర్పడిందని మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి పేర్కొన్నారు. మున్సిపాలిటీలోని ఎనుములపల్లిలో పల్లె ఆదివారం ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి, ఆమె భర్త వెంకట కృష్ణ కిషోర్‌రెడ్డితో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. వారికి ముందుగా గ్రామస్తులు డప్పులు, మేళాలతో అపూర్వ స్వాగతం పలికి పూల వర్షం కురిపించారు. వారు ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం పల్లె విలేకరులతో మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం అన్ని వర్గాలకు అన్యాయం చేసిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి కూడా అందుకు మినహాయింపేమీ కాదని, పెద్దఎత్తున భూకబ్జాల కు పాల్పడ్డారని, పుట్టపర్తిలో బిల్డర్లతో డబ్బులు వసూలు చేశారని విమర్శించారు. కావున సైకిల్ గుర్తుకు ఓటు వేసి పల్లె సింధూర రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమం లో జనసేన జిల్లా కార్యదర్శి పత్తి చంద్రశేఖర్, పట్టణ కన్వీనర్ రామాంజనేయులు, నాయకులు మహమ్మద్ రఫీ, ఉమాపతి యాదవ్, గూడూరు ఓబులేసు, గుట్లపల్లి గంగాద్రి పాల్గొన్నారు.

టిడిపితోనే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు


సవితతో భవిత పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సవితమ్మ, టిడిపి నాయకులు

ప్రజాశక్తి-పరిగి

పెనుకొండ నియోజకవర్గంలో యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఉద్దేశంతోనే టిడిపి పని చేస్తుందని ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ తెలిపారు. స్థానిక వీరలింగేశ్వరస్వామి కళ్యాణ మండపంలో ఆదివారం 'సవితతో భవిత' కార్యక్రమం నిర్వహించారు. ఇందులో సవితమ్మ యువతతో ముఖాముఖి మాట్లాడారు. పెనుకొండ టిడిపి ఎన్నికల పరిశీలకులు నరసింహారావు, సవితమ్మ మాట్లాడుతూ నియోజక వర్గంలోని యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో టిడిపి హయాంలో చంద్రబాబు పలు సంస్థలను నియోజక వర్గానికి తీసుకొచ్చారన్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపిని గెలిపిస్తే యువత మెరుగైన భవిష్యత్తు కోసం మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పిస్తుందన్నారు. వైసిపి ప్రభుత్వం గత ఐదేళ్లలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన పాపాన పోలేదన్నారు. ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు సూర్యనారాయణ, బాలాజీ, చంద్రశేఖర్, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేష్, డిఎస్ఎల్.శ్రీనివాసులు, మంజునాథ్ పాల్గొన్నారు.

టిడిపి నాయకుల ఇఫ్తార్ విందు

స్థానిక మసీదులో మండల టిడిపి నాయకులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పెనుకొండ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఆమె ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల్లో స్థానికులకు ప్రాధాన్యత ఇచ్చి వైసిపి వలస పక్షులకు బుద్ధి చెప్పాలని మండల నాయకులు కోరారు. కార్యక్రమంలో టిడిపి పరిశీలకులు సూర్యనారాయణ, బాలాజీ, డిఎస్ఎల్ శ్రీనివాసులు, హనుమయ్య, వడ్డెర శ్రీనివాసులు, నాగభూషణం పాల్గొన్నారు.

మైనార్టీల సంప్రదాయాలను గౌరవించని జగన్ : టిడిపి


సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి-కదిరి టౌన్

మైనార్టీల ఆచార సంప్రదాయాలను సిఎం జగన్ తుంగలో తొక్కారని కౌన్సిలర్ ఫయాజ్ ఖాన్, టిడిపి నాయకులు బహువుద్దీన్ విమర్శించారు. పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఆదివారం వారు మీడియా సమావేశంలో మాట్లాడారు. ముస్లింలు, దళితులంటే వైసిపికి నచ్చదన్నారు. టిడిపిలో చేరడంపై అసత్య ఆరోపణలు చేయడం, ఇష్టానుసారం మాట్లాడడం సమంజసం కాదని హితువు పలి కారు. దళితులంటే వైసిపికి గిట్టదని, పేద ప్రజలు, మైనార్టీలు అంటే వైసిపికి చులకన భావం అన్నారు. అధికార పార్టీ నాయకులు కదిరిలో ప్రజా సమస్యలను పట్టించుకోకపోగా పెద్దఎత్తున అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని విమర్శించారు. వైసిపిని ఇంటికి పంపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఎమ్మెల్యే చుట్టూ ఉన్న కౌన్సిలర్లు అభ్యర్థిని ప్రకటించగానే రాత్రికి రాత్రే శిబిరం మార్చారని.. మీరా విలువలు, విశ్వసనీయత గురించి మాట్లాడేదని ప్రశ్నించారు. టిడిపి అధికారంలోకి వస్తే ప్రజలకు మేలు జరుగుతుందనే తాము టిడిపిలో చేరామని, తమపై నిరాధార ఆరోపణలు చేయడం తగదని, దమ్ము, ధైర్యం ఉంటే నిరూపించాలని సవాల్ విసిరారు. నమ్మిన వారిని నిలువునా ముంచే సంస్కృతి మీదేనని విమర్శించారు. అపరిచితుడు ఇష్టానుసారంగా మాట్లాడితే తోలు తీస్తామని, నోరు జాగ్రత్తగా పెట్టుకోవాలని హితవు పలికారు. రంజాన్ పండగ తర్వాత ఆధారాలు పూర్తిస్థాయిలో బయటపెడతామ న్నారు. విశ్వసనీయతకు మారుపేరు కందికుంట వెంకటప్రసాద్ అని, ఎన్నికల్లో అఖండ మెజార్టీతో గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో డైమండ్ ఇర్ఫాన్, కౌన్సిలర్లు ఎంఎస్.ఫయాజ్ అలి, కిష్టప్ప, నాయకులు రాజశేఖర్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

'వడ్డెర్లను నమ్మించి మోసం చేసింది చంద్రబాబే'

న్యాయవాది ఎస్ఆర్.ఆంజనేయులు

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్


రాష్ట్రంలో ఉన్న వడ్డెర్లను నమ్మించి మోసం చేసింది చంద్రబాబే అని సామాజిక ఉద్యమ నేత, వడ్డెర సంఘం జాతీయ నాయకుడు, న్యాయవాది ఎస్ఆర్.ఆంజనేయులు విమర్శించారు. ఆయన ఆదివారం మండలంలోని పెడపల్లి గ్రామంలో విలేకరులతో మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో పుట్టపర్తి ఎమ్మెల్యే టికెట్‌తో పాటు రాష్ట్రంలో పలు చోట్ల ఎమ్మెల్యే, ఎంపి సీట్లు వడ్డెర సామాజిక వర్గానికి కేటాయిస్తామని హామీ ఇచ్చిన చంద్రబాబు, నారా లోకేష్ మాట తప్పారని మండిపడ్డారు. 40 ఏళ్లుగా వడ్డెర కులస్తులు అత్యధిక శాతం మంది టిడిపికి అండగా ఉంటూ ఎన్నికల్లో ఓట్లు వేశారని, అయితే చంద్రబాబు వడ్డెర కులస్తులకు చేసిందేమీ లేదని విమర్శించారు. చంద్రబాబు 40 ఏళ్ల రాజకీయ జీవితంలో వడ్డెర కులానికి ఒక్క ఎమ్మెల్యే, ఎంపి సీటైనా ఇచ్చారా అని ప్రశ్నించారు. వైసిపి అధినేత జగన్ గతంలో వడ్డెర్లకు ఎమ్మెల్యే సీట్లు ఇచ్చారని, వారు ఎన్నికల్లో ఓడిపోతే ఎమ్మెల్సీగా అవకాశం కల్పించారని కొనియాడారు. మున్సిపల్, దేవాలయ ఛైర్మన్లుగా, ఆలయ కమిటీ సభ్యులుగా అవకాశం కల్పించారని తెలిపారు. వడ్డెర్లకు టిడిపి ఏమి చేసిందో బహిరంగ చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. వడ్డెర్లను నమ్మించి మోసగించిన టిడిపిని ఓడించేందుకు వడ్డెర కులం తరపున ఎంపి, ఎమ్మెల్యే స్థానాలకు స్వతంత్ర అభ్యర్థులుగా బరిలోకి దిగుతున్నట్లు తెలిపారు. వడ్డెర కులాన్ని వడ్డెర సంఘం ముసుగులో టిడిపికి తాకట్టు పెట్టే నాయకులకు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

నీటి సమస్యకు పరిష్కారం

రొద్దం : మండలంలోని పెద్దగువ్వలపల్లిలో నెలకొన్న తాగునీటి సమస్యకు సర్పంచి రూప పరిష్కారం చూపారు. ఆమె ఆదివారం కొత్త మోటార్ పంపు సెట్ వేయించి తాగునీటి సమస్యను పరిష్కరిచారు. గ్రామంలో 3 తాగునీటి బోర్లు రన్నింగ్‌లో ఉండడంతో ఇకపై ప్రజలకు తాగునీటి సమస్య ఉండదని సర్పంచి తెలిపారు.

కందికుంట ఎన్నికల ప్రచారం

తలుపుల : తలుపుల మేజర్ పంచాయతీ టి.రెడ్డివారిపల్లి కాలనీలో ఆదివారం కదిరి నియోజక వర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ ఎన్నికల ప్రచారం చేపట్టారు. కందికుంటకు ప్రజలు అడుగడుగునా నీరాజనం పలికారురు. ఆడపడుచులు హారతి పట్టగా యువత గజమాల వేసి స్వాగతం పలికారు. కందికుంట ఇంటింటికీ వెళ్లి సైకిల్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఆయన వెంట మండల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.


ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి సమక్షంలో వైసిపిలో చేరిన టిడిపి, జనసేన నాయకులు

ఎమ్మెల్యే సమక్షంలో వైసిపిలో చేరిక

ప్రజాశక్తి-పుట్టపర్తి

కొత్తచెరువుకు చెందిన టిడిపి, జనసేన పార్టీల నుంచి 50 మంది నాయకులు, కార్యకర్తలు ఆదివారం ఎమ్మెల్యే డి.శ్రీధర్‌రెడ్డి సమక్షంలో ఆయన ఇంటి వద్ద వైసిపిలో చేరారు. వారికి ఎమ్మెల్యే వైసిపి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో భాస్కర్, శ్రీరాములు, పెద్దన్న, గంగా ద్రి, ఆంజనేయులు, నాగన్న, తదితరులు ఉన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐదేళ్లుగా నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించామన్నారు. పుట్టపర్తి జిల్లా సాధన కోసం కృషి చేశా అన్నారు. ప్రతి ఒక్కరూ పార్టీ కోసం పని చేసి రాబోయే ఎన్నికల్లో వైసిపిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ జగన్మోహన్‌రెడ్డి, నాయకులు రెడ్డప్పరెడ్డి, దాల్ మిల్లు సూరి, వాల్మీకి శంకర్, నాగరాజు, నాగభూషణ్, అంగడి సత్తి, మటన్ శంకర్, సరళ, పెద్దన్న, ఎల్లప్ప, తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న సవితమ్మ

టిడిపి గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం : సవితమ్మ

ప్రజాశక్తి-పెనుకొండ

టిడిపి గెలుపే లక్ష్యంగా పని చేసి చంద్రబాబుని ముఖ్యమంత్రిగా చేసుకుందాం అని ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ కోరారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆమె టిడిపి సోషల్ మీడియా విభాగం సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఐదేళ్ల జగన్ పాలనలో రాష్ట్రంలో ప్రతి రంగం సర్వనాశనమై అభివృద్ధిలో 20 ఏళ్లు వెనుకబాటుకు గురైందన్నారు. వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు వారి అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. టిడిపి అధికారంలోకి రాగానే అమలు చేసే సూపర్ సిక్స్ పథకాలను గడపగడపకూ తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు నరసింహారావు, రాష్ట్ర వడ్డెర సాధికారిక కన్వీనర్ వెంకట్, రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామస్థాయి సోషల్ మీడియా అధ్యక్షులు, ఇన్‌ఛార్జులు పాల్గొన్నారు.

టిడిపి నాయకుల ప్రచారం

ప్రజాశక్తి-ఓబుళదేవరచెరువు

స్థానిక టిడిపి నాయకులు ఆదివారం మండలంలోని గానిపల్లి, దొన్నికోటవారిపల్లి, బసప్పగారి పల్లి, మారేవాండ్లపల్లి, చౌడపల్లి, తంగేడుకుంట, ఇనుగులూరు పంచాయతీలో పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూరరెడ్డికి మద్దతుగా ప్రచారం చేపట్టారు. వారు ఇంటింటికీ వెళ్లి టిడిపి ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. వైసిపి ప్రభుత్వం 27 సంక్షేమ పథకాలకు రద్దు చేసిందన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి పల్లె సింధూరరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ శబరిష్ నాయుడు, వడ్డెర సాధికార సమితి పల్లపు రవీంద్ర, బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి జెరిపిటి అంజనప్ప, సుధాకర్, జెరిపిటి ప్రసాద్, జెరిపిటి వెంకటనారాయణ, ఎన్.లక్ష్మన్న, వల్లపి ఆంజనేయులు, రామానాయుడు, చంద్రశేఖర్‌నాయుడు, చంద్రనాయుడు, శివ ప్రసాద్ నాయుడు, నరసింహులు, శ్రీనివాసులు, నాగేంద్రబాబునాయక్, శ్రీరాములు, గంగాద్రి పాల్గొన్నారు.

'నా ఆరోగ్యం-నా హక్కు' ర్యాలీ

ప్రజాశక్తి-ముదిగుబ్బ

ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఆదివారం స్థానిక పిహెచ్‌సి డాక్టర్ రాజేంద్ర ఆధ్వర్యం లో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. వైద్యులు రాజేంద్ర మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్య మని, ప్రతి ఒక్కరూ మంచి అలవాట్లు అలవర్చుకొని జబ్బుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఏ జబ్బునైనా ప్రాథమిక దశలోనే గుర్తిస్తే నివారించవచ్చన్నారు. కావున ప్రతి ఒక్కరూ అనారోగ్య సూచనలు కనిపించిన వెంటనే తప్పనిసరిగా సమీప ఆసుపత్రిలో పరీక్షలు చేయించుకొని తగిన వైద్యం పొందాలని సూచించారు. వేసవిలో వడదెబ్బ బారిన పడకుండా తీసుకో వాల్సిన జాగ్రత్తలను వివరిం చారు. కార్యక్రమంలో సిహెచ్ఒ సరస్వతమ్మ, పిహెచ్ఎన్ నాగరత్నమ్మ, సూపర్వైజర్స్, సిబ్బంది, మండ లంలోని అన్ని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ల సిహెచ్ఒలు, సచివాలయాల ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న మంత్రి ఉషశ్రీచరణ్

రొద్దం : పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా రొద్దం పట్టణంలో ఆదివారం ముస్లింలు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో మంత్రి, పెనుకొండ నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీచరణ్ పాల్గొన్నారు. ఆమె ఉపవాస దీక్ష విరమించిన వారికి ఇఫ్తార్ విందు వడ్డించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి చంద్రశేఖర్, వైస్ ఎంపిపి అంజనరెడ్డి, మండల కన్వీనర్ తిమ్మయ్య, నాయకులు సి.నారాయణరెడ్డి, వినయ్‌రెడ్డి, ముస్లిం మత పెద్దలు, మైనారిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బుల్లసముద్రంలో అన్నదానం

మడకశిర : మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి జన్మదినం సందర్భంగా ఆదివారం టిడిపి నాయకులు మండలంలోని బుల్లసముద్రంలో అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ మనోహర్, మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ సెల్ అధ్యక్షుడు కృష్ణమూర్తి, కల్లుమర్రి సర్పంచి నాగరాజు, తిమ్మరాజు, రవికుమార్, ఉమాశంకర్, వెంకటేష్, నరసయ్యగౌడ్ పాల్గొన్నారు.

మరువపల్లి సెక్టార్ నూతన కార్యవర్గం ఎన్నిక

రొద్దం : అంగన్వాడీ సిబ్బందికి సిఐటియు నిరం తరం అండగా ఉంటుందని సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్ తెలిపారు. మండ లంలోని ఆర్.మరవపల్లి నూతన సెక్టార్ కార్య వర్గాన్ని ఆదివారం ఎన్నుకొన్నారు. అధ్యక్షురాలిగా సునీత, కార్యదర్శిగా శ్యామల గౌరీలను ఎన్నుకున్నారు. సెక్టార్ కమిటీ సమావేశాని కి ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు జయమ్మ, కార్యదర్శి బావమ్మ హాజరై నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వారు మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తామని తెలపారు.

ఇఫ్తార్ విందు

పుట్టపర్తి : మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అని బుక్కపట్నంకు చెందిన ప్రముఖ బిల్డర్ రాజశేఖర్ గౌడ్ తెలిపారు. బుక్కపట్నంలోని జామియా మసీదులో ఆదివారం ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో కఠోర ఉపవాస దీక్ష చేస్తూ భక్తి భావంతో ఉండే ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు.

రత్నాకర్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

పుట్టపర్తి క్రైమ్ : శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్టు సభ్యుడు ఆర్‌జె రత్నాకర్‌ను ఆదివారం పుట్టపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. వారు పట్టణంలోని రత్నాకర్ నివాసానికి వెళ్లి పూలబొకే అందజేసి శాలువాతో సన్మానించారు. వచ్చే ఎన్నికల్లో ఆయన సహాయ సహకారాలు కోరినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు గౌస్‌బాషా, పుట్ల గంగాద్రి, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

బైక్ అదుపుతప్పి యువకుడికి గాయాలు

మడకశిర : ద్విచక్ర వాహనం అదుపుతప్పి యువకుడు తీవ్రంగా గాయపడిన సంఘటన ఆదివారం మండలంలోని గంగులవాయిపాల్యం సమీపంలో చోటుచేసుకుంది. అగళి మండలంలోని రామనపల్లి గ్రామానికి చెందిన హనుమంతరాయప్ప కుమారుడు బాలాజీ మడకశిర పట్టణంలో వైసిపి ఆధ్వర్యంలో నిర్వహించే బైక్ ర్యాలీలో పాల్గొనేందుకు స్వగ్రామం నుంచి బైక్‌పై బయల్దేరాడు. గంగులవాయిపాల్యం సమీపంలో వేగంగా వస్తుండగా బైక్ అదుపుతప్పి కింద పడడంతో తీవ్రంగా గాయపడ్డాడు. వెనుక వస్తున్న కొందరు గమనించి హుటాహుటిన మడకశిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి హెచ్‌బి.నర్సేగౌడ్, మాజీ ఎమ్మెల్యే వైటి.ప్రభాకర్‌రెడ్డి, వైసిపి నాయకులు వెంకటస్వామి ఆసుపత్రికి వెళ్లి బాలాజీని పరామర్శించారు. ప్రథమ చికిత్స అనంతరం బాలాజీని హిందూపురం తరలించినట్లు వారు తెలిపారు.

చీరలు పట్టివేత

రొద్దం : మండలంలోని ఆర్.మరవపల్లి చెక్‌పోస్ట్‌లో ఆదివారం 96 చీరలు పట్టుబడినట్లు డిప్యూటీ తహశీల్దార్ చంద్రశేఖర్ తెలిపారు. పోలీసులు రోజూ తరహాలోనే చెక్‌పోస్టులో తనిఖీ చేశారు. ఆ సమయంలో పావగడ వైపు నుంచి రొద్దం మీదుగా సోమందేపల్లికి వెళ్తున్న కర్నాటకలోని వైఎన్ఎస్ కోటకు చెందిన బాలాజీ మరొకరితో కలిసి కారులో వెళ్తుండగా ఆపి సోదాలు చేశారు. అందులో బిల్లులు లేని 96 చీరలు ఉండగా సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. చీరలు, కారు స్టేషన్‌లోనే ఉంచారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ చంద్రశేఖర్, విఆర్ఒలు రమామోహన్, అనిల్, పోలీసులు మారుతి, భగవాన్ పాల్గొన్నారు.